విశాలాంధ్ర గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమగోదావరి

రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం

- మాజీ ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు

విశాలాంధ్ర ఉండి: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్న జగన్ కి పతనం తప్పదని ఉంగుటూరు మాజీ ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు అన్నారు. తెదేపా జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ ఉండి మండలం ఉండి తెదేపా కార్యాలయం వద్ద ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు ఆధ్వర్యంలో ఆదివారం 24వ రోజు చేపట్టిన నిరాహార దీక్షకు ముఖ్య అతిథులుగా హాజరై గన్ని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వీరాంజనేయులు మాట్లాడుతూ లక్షల కోట్లు అవినీతికి పాల్పడి సిబిఐ, ఈడీ కేసులతో సుమారు పది సంవత్సరాల కాలం పాటు బెయిల్ పై బయట తిరుగుతూ ప్రతిపక్ష నాయకులుపై బురద చల్లడం విడ్డూరంగా ఉందన్నారు. ఎమ్మెల్యే మంతెన రామరాజు, ఉండి మాజీ ఎమ్మెల్యే వేటూరు వెంకట శివరామరాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి పొత్తూరి, వెంకటేశ్వరరాజు, మాజీ ఏఎంసీ చైర్మన్ సాగిరాజు సాంబశివరాజు, తోట ఫణి బాబు, జుత్తిగ శ్రీనివాసరావు, కోటి రాజు, నాగేశ్వరరావు, మంతెన సాయిలచ్చిరాజు, కాగిత మహంకాళి, కన్నిగంటి రుత్ కళ, వత్సవాయి సుజాత, నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నేడు ఎస్ఆర్ షాపింగ్ మాల్ ప్రారంభం

విశాలాంధ్ర - ఏలూరు: నేడు నగరంలో ఎస్ఆర్ 11వ బ్రాంచ్ ప్రారంభిస్తున్నట్లు ఎస్ ఆర్ షాపింగ్ మాల్ డైరెక్టర్ డా.ఎస్ ఎల్ ఎన్ ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక అతిథి హోటల్లో జరిగిన విలేకరుల సమావేశంలో ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గత 17 సంవత్సరాల సుదీర్ఘమైన అనుభవంతో 10 బ్రాంచ్‌లతో దేశంలోనే పేరు పొందిన తయారీదారుల నుండి నాణ్యమైన వస్త్రాలను ఖాతాదారులకు అందించడం రాష్ట్రంలో వినియోగదారుల అభివృద్ధిలో పట్ల అవగాహన కలిగి ఉండడం వలన అధునాతన రకాలైన వస్త్రాలు అతి తక్కువ ధరలలో అందించడం ఏలూరులో 15 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో విశాలమైన పార్కింగ్ సదుపాయం, కుటుంబ సమేతంగా అవసరమైన వస్త్రాలు ఒకే చోటు లభించే విధంగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు ఆళ్ళ నాని, ఎం పి. కె. శ్రీధర్, దెందులూరు శాసనసభ్యులు అబ్బయ్య చౌదరి, మాజీ ఎంపిమాగంటి బాబు, నగర మేయర్ నూర్జహాన్ పెదబాబు, హాజరవుతారని తెలిపారు. విశిష్ట అతిథులుగ సాహిత్య అకాడమీ చైర్మన్ పి. శ్రీలక్ష్మి, ఎం ఆర్ డి బలరాం, టిడిపి ఏలూరు నియోజకవర్గ ఇన్చార్జి బడేటి చంటి, వైసిపి నగర అధ్యక్షులు బి. శ్రీనివాస్ పాల్గొంటారన్నారు. ప్రముఖ సినీ తార నేహా శెట్టిచే జ్యోతి ప్రజల జరుగుతుందన్నారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు వి. పూజారి. ఏ. శివ కేశవ రెడ్డి. సీనియర్ మేనేజర్, బ్రాంచ్ మేనేజర్ శివ రెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్రంలో అప్రజాస్వామిక పాలన అంతమొందించాలి : మాజీ మంత్రి పితాని

విశాలాంధ్ర- ఉంగుటూరు : తెలుగు దేశం పార్టీ అధినేత , ప్రతిపక్ష నాయకుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు అక్రమ అరెస్టు అన్యాయం, అప్రజాస్వామికమని రాష్ట్ర మాజీమంత్రి, టీడీపీ నాయకుడు పీతాని సత్యనారాయణ అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా మండల కేంద్రం ఉంగుటూరులో తెలుగుదేశం నిర్వహిస్తున్న నిరసన దీక్షా శిబిరాన్ని ఆదివారం ఆయన సందర్శించారు. అప్రజాస్వామిక నాయకుడు మన రాష్ట్రాన్ని ముఖ్యమంత్రిగా పాలించడం కారణంగానే చంద్రబాబు జైలు పాలు కావడానికి కారణమని అన్ని ప్రజా సంఘాలు, విపక్షాలు ఖండిస్తున్నాయని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్ మీరా సాహెబ్, పాతూరు విజయ్ కుమార్, నల్లా ఆనంద్ కుమార్, బొమ్మిడి అప్పారావు, ఇమ్మని గంగాధర్ రావు, బందారు మధుబాబు, నేకూరి ఆశీర్వాదం,కరణం పెద్దిరాజు, తదితరులు పాల్గొన్నారు.

కడిగిన ముత్యంలా చంద్రబాబు బయటకు వస్తారు

శాసనమండలి మాజీ చైర్మన్ ఎంఏ షరీఫ్

విశాలాంధ్ర - నర్సాపురం : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై దురుద్దేశపూర్వకంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టిందని, కడిగిన ముత్యములా జైలు నుండి బయటకు వస్తారని శాసనమండలి మాజీ చైర్మన్ ఏం ఏ షరీఫ్ అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా 28వ రోజు స్థానిక అంబేద్కర్ సెంటర్లో నిర్వహించిన దీక్షా శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెదేపా ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. నర్సాపురం పట్టణ అధ్యక్షుడు జక్కం శ్రీమన్నారాయణ, కోప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, కొల్లు పెద్దిరాజు, పాలూరు బాబ్జీ, పొన్నాల నాగబాబు, రేవు పద్మారావు, ఆకుల భుజంగరావు, బసవని నాగమణి, శృంగారకలి శ్రీనివాసు, వీర ఆనంద్ కుమార్, పెంద్ర శ్రీనివాస్, తిరుమణి హేమంత్, దేశెట్టి సత్యనారాయణ, నంద రామకృష్ణ, శివ రంగ గణేష్, వేగి కుమార్, దొంగ రామకృష్ణ, అచ్చుతా తరామయ్య, జక్కం కాశి, తిరుమణి గోవిందరాజు, చనగల సింహాచలం పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం: తెదేపా అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టు ఖండిస్తూ జరుగుతున్న నిరసన కార్యక్రమంలో భాగంగా రిలే నిరాహార దీక్షను చేపట్టారు. ఆదివారం తెదేపా తాడేపల్లిగూడెం ఇంచార్జి వలవల బాబ్జీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాబ్జీ మాట్లాడుతూ కార్యకర్తలు, నాయకులు స్వచ్ఛందంగా నిరాహార దీక్షకు వస్తున్నారన్నారు. ఈ కార్య క్రమంలో మద్దిపాటి సత్యనారాయణ క్లస్టర్ -1 నాయకులు, తాడేపల్లిగూడెం నియోజ వర్గ ఎస్సీ సెల్ నాయకులు పాల్గొన్నారు. దీక్షలో కూర్చున్న నాయ కులు మద్దిపాటి సత్యనారాయణ, ముప్పిడి రమేష్, బుర్ల రాము, పీతల సత్యనారాయణ, కొల్లూరి నాగరాజు, మాదాసు సతీష్, కాసుమళ్ళ శ్రీనివాస్, ఆలపాటి నాగేశ్వరావు, దళాయి తిరుమల రావు, బాదంపూడి రామకృష్ణ, కిలాడి సాయి,తాడేపల్లి శ్రీను, మండల శ్రీనివాస్, పోలుపో అరుణ్ కుమార్ ఉన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు

విశాలాంధ్ర -భీమవరం: పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజల భాగస్వామ్యంతో ఉద్యమించాలని, పార్టీని బలోపేతం చేసుకుంటూ, ప్రజా సంఘాలను నిర్మాణం చేసుకుంటూ అరుణ పోరాటాలకు సిద్ధం కావాలని, ప్రజాస్వామ్య పునరుద్ధరణకు, పోలీసు దమనకాండకు వ్యతిరేకంగా సిపిఐ నిలబడాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా సమితి సమావేశం ఆదివారం భీమవరం ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో నెక్కంటి క్రాంతి కుమార్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ముప్పాళ్ల మాట్లాడుతూ ట్రూ అప్ ఛార్జీలు, ఇంధన సర్దుబాటు చార్జీలు, పీక్ టైం ఛార్జీలు, పెనాల్టీల రూపంలో రాష్ట్రంలో ప్రజలను విద్యుత్ ఛార్జీలతో దోచేస్తున్నారని మండిపడ్డారు. పెరిగిన విద్యుత్ ఛార్జీలపై 9వ తేదీ సోమవారం నుంచి 15వ తేదీ వరకు వివిధ దశల్లో వామపక్షాలు ఆందోళనకు పిలుపు నిచ్చాయని ప్రజలను సమీకరించి వాటిని జయ ప్రదం చేయాలని ముప్పాళ్ల కోరారు. అట్లాగే విద్యుత్ యూనిట్ కు రూపాయి మాత్రమే వసూలు చేయాలని, పెట్రోలు రు.60, డీజిల్ రు.50, వంట గ్యాస్ రు.500 ఉండాలని సిపిఐ డిమాండ్ చేస్తుందని పార్టీ శ్రేణులు ఈ దిశగా ప్రజల్లోకి వెళ్లాలని ఆయన సూచించారు. అధికారం కోసం బిజెపి హిందూ మతాన్ని వాడుకుంటుందని, దీనిలో భాగంగానే ముస్లిం, క్రైస్తవ మైనార్టీలపా దాడులు జరుగుతున్నాయని వీటిని ఎదుర్కోవాలని ముప్పాళ్ల పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఇటీవలే ఎన్ఐఏ దేశ వ్యాప్తంగా సోదాలు జరిపిందని రేపు సిపిఐ, సిపిఎం పార్టీ లపై కూడా వారు సోదాలు జరుపుతారని ముప్పాళ్ల జోస్యం చెప్పారు. జగన్‌ను మోడీ కాపాడుకుంటూ వస్తున్నాడని నిబంధనలను తుంగలో తొక్కి కోట్లకు కోట్లు అప్పులిస్తున్నాడన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు మాట్లాడుతూ పార్టీ శ్రేణులు నియోజకవర్గ స్థాయి అభివృద్ధి సమావేశాలు నిర్వహించు కోవాలని, విద్యుత్ ఛార్జీలు, ఉపాధి హామీ పథకం అమలు, పింఛన్లు పంపిణీ, పెరుగుతున్న ధరలు, పెట్రో, గ్యాస్ ధరల భారాలపై ప్రజల్లోకి వెళ్లాలని సూచించారు. ఈ నెల 26న మహిళా సమాఖ్య జిల్లా సభలను ఉండిలో జరపడానికి కృషి చేయాలని, 28న భీమవరంలో పింఛనుదారుల సదస్సును విజయవంతం చేయాలని, అక్టోబర్ 31న ఎఐటియుసి ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకోవాలని, నవంబర్ 22న రైతు సంఘం జిల్లా సభలను ఉండిలో నిర్వహించడానికి పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని కోనాల కోరారు. రెండు నెలలకు ఒక సారి శాఖ సమావేశాలు నిర్వహించు కుంటూ ముందుకెళ్లాలని కోనాల సూచించారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కలిశెట్టి వెంకట్రావు, ఎఐటియుసి రాష్ట్ర నాయ కులు నెక్కంటి సుబ్బారావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు, ఎం.సీతా రాంప్రసాద్, బొద్దాని నాగరాజు, కళింగ లక్ష్మణరావు, టి.అప్పలస్వామి, సమితి సభ్యులు నసపల శ్రీనివాసరావు, మండల నాగేశ్వరరావు, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు నెక్కంటి జగదాంబ, ప్రధాన కార్యదర్శి సికిలే పుష్పకుమారి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ జనసేన పొత్తు నూతన శకానికి శ్రీకారం

విశాలాంధ్ర - ఏలూరు: టిడిపి, జనసేన పొత్తు నూతన శకానికి శ్రీకారం అని టిడిపి ఏలూరు నియోజకవర్గ ఇన్చార్జి బడేటి చంటి అన్నారు. టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా ఏలూరు చేపల తూము సెంటర్లో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు ఆదివారం కూడా కొనసాగాయి. జనసేన ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి రెడ్డి అప్పలనాయుడు, ఇతర నాయకులు ఆదివారం దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. వారికి బడేటి చంటి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బడేటి చంటి మాట్లాడుతూ రాష్ట్రాభివృద్దే ధ్యేయంగా టిడిపి - జనసేన కలసి వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తాయని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రకటించారని, ఈ కలయిక రాష్ట్రంలో నూతన శకానికి శ్రీకారం చుడుతుందని పేర్కొన్నారు. ఉమ్మడి కార్యాచరణతో ప్రజల వద్దకు వెళ్లి జగన్ ప్రభుత్వ అరాచకాలను వివరించి, వారిని చైతన్య వంతులను చేయటం ద్వారా విజయ దుందుభి మోగిస్తామని బడేటి చంటి ధీమా వ్యక్తం చేశారు. టిడిపి, జనసేన మధ్య విభేదాలు సృష్టించి లబ్ది పొందాలనుకున్న వైసిపి ఆశలు నెరవేరలేదని ఆయన ఎద్దేవా చేశారు. సైకో ఆనందం పొందుతున్న జగన్ రెడ్డికి త్వరలో ప్రజలే తగిన బుద్ధి చెప్తారని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పితాని సత్యనారాయ, జనసేన నాయకులు రాఘవయ్య చౌదరి, సిరి పల్లి ప్రసాద్,8వ క్లస్టర్ ఇంచార్జ్ వందనాలు శ్రీనివాసరావు, 48వ డివిజన్ ఇంచార్జ్ ఆర్నెపల్లి తిరుపతి రావు పాల్గొన్నారు.

జిల్లాలో ఇంటింటికీ వైద్యసేవలు...

విశాలాంధ్ర - ఏలూరు : ప్రతి ఇంటి తలుపు తట్టి అందరికీ ఆరోగ్య సేవలు అందించాలన్న ముఖ్యమంత్రి జగన్ సంకల్పంతో ప్రారంభమైన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఏలూరు జిల్లాలో విశేష స్పందన లభిస్తోందనీ డియంహెచ్ వో డా.ఎస్.శర్మిష్ట తెలిపారు. జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ నేతృత్వంలో పటిష్టమైన కార్యాచరణతో అత్యంత సమర్థవంతంగా జెకెసి కార్యక్రమం ముందుకు సాగుతుంది. జిల్లాలోని ప్రజా ప్రతినిధుల సహకారం, వివిధ శాఖల సమన్వయంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడు తుందన్నారు. జిల్లాలో ఆశా వర్కర్లు, ఏఎసీఎంలు ఇతర ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ఇంతవరకు 10,84,722 మందిని సర్వే చేశారు. వారికి 1663514 రక్త పరీక్షలు నిర్వహించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం కింద ఇంతవరకు గ్రామీణ ప్రాంతాలలో 153, పట్టణ ప్రాంతాలలో 8 కలిపి మొత్తం 161 శిబిరాలు నిర్వ హించారు. ఈ శిబిరాలలో ఇంతవరకు 63,226 మందిని పరీక్షించగా అందులో 854 మందిని వివిధ ఆరోగ్యశ్రీ ఆస్పత్రులకు మెరుగైన వైద్యం కోసం రిఫర్ చేశారు. మరో 5,110 మందికి ప్రత్యేక పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరాల్లో 127 రకాల మందులను అందుబాటులో ఉంచుతున్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి నెలరోజులకు సరిపడా ఔషధాలు ఇస్తున్నారు. అందరికీ నాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వ యంత్రాంగం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఒక యజ్ఞంలా నిర్వహిస్తోంది. అర్బన్ పరిధిలో ఒక్కో యూపి హెచ్ సి పరిధిలో ఒక్కో శిబిరం నిర్వహించాలని తొలుత నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి వస్తున్న స్పందనచూసిన తర్వాత ఒక్కో పీహెచ్ సి పరిధిలో మూడునుంచి నాలుగు శిబిరాలు పెట్టాలని నిర్ణయించారు.

ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఏఎన్ఎం!

- డాక్టర్ వేధింపుల వల్లే సూసైడ్ చేసుకుంటున్నా అంటూ నోట్
- ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఏఎన్ఎం

విశాలాంధ్ర - లింగపాలెం : డాక్టర్ వేధిస్తున్నారంటూ సూసైడ్ నోట్ వాట్సప్ గ్రూపులో పెట్టి నిద్రమాత్రలు మింగి ఎఎన్ఎం ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన కలకలం కలిగించింది. లింగపాలెం సచివాలయంలో ఎఎన్ఎంగా పనిచేస్తున్న శర్వాణి ఇదే గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిగా పనిచేస్తున్న సంధ్యారాణి తనపై వ్యక్తిగత ధూషణలతో శనివారం నాలుగు గంటలపాటు నిలబెట్టి వేధించిందని ఆరోపిస్తూ సూసైడ్ నోట్‌లో పేర్కొంది. డాక్టర్ వేధింపులు భరించలేక మనస్థాపం చెంది సూసైడ్ చేసుకుంటున్నట్టు నోట్‌లో రాసింది. చాలా రోజులుగా వేధిస్తూనే ఉందని ఆరోపించింది. వీటిని భరించలేక ఆత్మహత్య చేసుకుంటున్నానంటూ నిద్రమాత్రలు మింగింది. ఈమెకు కె.గోకవరంలోని తన నివాసంలో శనివారం రాత్రి ప్రథమ చికిత్స చేసి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళ్ళి చికిత్స చేయించారు. మెరుగైన వైద్యం కోసం చింతలపూడి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. డాక్టర్ వేధింపుపై చర్యలు తీసుకోవాలని ఎఎన్ఎంలు వై.ఇందిరారాణి, కె.వెంకటలక్ష్మి, జి.సుహాసిని తదితరులు అధికారులకు ఫిర్యాదు చేస్తున్నట్టు వెల్లడించారు. వైద్యాధికారిణి ఉద్యోగులపై అనవసర వేధింపులకు పాల్పడుతుందని, వ్యక్తిగత ధూషణలు చేస్తుందని వీరు ఆరోపించారు. దీనిపై దర్యాప్తు చేయించాలని వీరు అధికారులను కోరారు. ఈ సంఘటనపై డాక్టర్ సంధ్యారాణిని వివరణ కోరగా తాను ఎటువంటి వ్యక్తిగత ధూషణలు చేయలేదని అన్నారు. విధుల నిర్వహణపై ప్రశ్నిస్తే ఇటువంటి సంగటన తలెత్తిందని తెలిపారు. లింగపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉద్యోగుల పనితీరు, జరిగిన సంఘటనపై అధికారులకు నివేదిక ఇస్తానని ఈమె పేర్కొన్నారు. మొత్తం మీద ఈ సంఘటన తీవ్ర కలకలం రేపింది.

చంద్రబాబు అరెస్టు అప్రజాస్వామికం

విశాలాంధ్ర - ఉండి: న్యాయదేవత కళ్ళకి గంతలు కట్టినట్టు ఉమ్మడి రాష్ట్రంలోనూ ఆంధ్రప్రదేశ్‌లోను అభివృద్ధి చేసి సుపరి పాలన అందించిన మాజీ ముఖ్యమంత్రి చంద్ర బాబు అక్రమ అరెస్టు న్యాయానికి సంకెళ్లు వేసినట్టు ఉందని ఉండి మాజీ ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ మాజీ ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు ఉండి మండలం ఉండి పెద్ద వంతెన సెంటర్‌లో ఆదివారం ట్రాక్టర్ పై కాళ్ళ చేతులు గొలుసులుతో కట్టుకొని సుమారు రెండు గంటలు వరకు మండుటెండలో నిలబడి వినోత్తరమైన నిరసన చేపట్టారు. ఎండ ఎక్కువగా ఉండడంతో ముందస్తుగా ఎటువంటి ఇబ్బందులు రాకుండా ఉండే ఉద్దేశంతో కాళ్ల ఎస్ఐ వీరభద్రరావు, ఆకివీడు ఎస్ ఐ నాగబాబు పోలీస్ సిబ్బందితో కలిసి బలవంతంగా శివరామరాజును కారులోకి ఎక్కించే ప్రయత్నం చేయగా రోడ్డుపై కూర్చొని నిరసన తెలిపిన శివరామరాజును బలవంతంగా కారులోకి ఎక్కించి పంపించేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ సాగిరాజు సాంబశివరాజు, బురిడి రవిబాబు, మోపిదేవి నాగ శ్రీనివాసరావు, కునుకు శ్రీనివాసరావు, మంద్రు సందీప్ పాల్గొన్నారు.

సీపీఐ గ్రామ శాఖ కార్యాలయానికి శంకుస్థాపన

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : మండలంలో రాజవరం గ్రామంలో సిపిఐ మండల కార్యదర్శి జమ్మి శ్రీనివాసరావు నూతనంగా నిర్మిస్తున్న సిపిఐ కార్యాలయానికి ఆదివారం పార్టీ నాయకులతో కలిసి శంకు స్థాపన చేశారు. జమ్మి శ్రీనివాసరావు మాట్లాడుతూ వేసవికాలం గడిచి నాలుగు నెలలు అవుతున్నప్పటికీ విద్యుత్ బిల్లులు మాత్రం భారీగా వస్తున్నాయని, ప్రతి నెల విద్యుత్ చార్జీలు పెరిగిపోతున్నాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి విద్యుత్ దోపిడీ కొనసాగిస్తున్నాయన్నారు. విద్యుత్ బారాలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్లు నిలిపివేయాలన్నారు.నేటి నుండి 15వ తేదీ వరకు అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాలలో ప్రజలు పాల్గొవాలని పిలుపు నిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో సంతకాల సేకరణ, ప్రజా బ్యాలెట్, కూడా ఉంటుందన్నారు ప్రజలంతా అఖిలపక్ష పార్టీలకు సహాయ, సహా కారాలు అందించాలన్నారు. రాజవరం గ్రామంలో సిపిఐ సొంత కార్యాలయాన్ని నిర్మి స్తున్నందున హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం మండల కార్యదర్శి జేవి రమణ రాజు, వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా కార్యదర్శి కుంచె వసంతరావు, మండల సహాయక కార్యదర్శి తాడిగడప ఆంజనేయరాజు, గ్రామ శాఖ కార్యదర్శి రేలా నరసింహారావు, సీనియర్ నాయకులు దుగ్గిరాల నారా యణరావు, యర్రావుల గాంధీ, దర్శికూటి శ్రీను పాల్గొన్నారు.

రాష్ట్రంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-వీరవాసరం: రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న వైసిపి మళ్ళీ అధికారం చేపట్టడం ఖాయమని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. స్థానిక తులసి కళ్యాణ మండపంలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలనే అంశంపై వైసిపి ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం మండల కన్వీనర్ కడలి ధర్మారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ మాటిస్తే నెరవేరుస్తారనే నమ్మకాన్ని ప్రజలకు కలిగించిన ఏకైక వ్యక్తి మన ముఖ్యమంత్రి జగన్ అని, అర్హతే ప్రామాణికంగా చూస్తూ, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నామన్నారు. ప్రతి కుటుంబానికి లక్ష రూపాయల నుంచి ఐదు లక్షల వరకూ లబ్ది చేకూర్చిన ప్రభుత్వం మన ప్రభుత్వమన్నారు. ఆంధ్రప్రదేశ్ ను నాలుగున్నర సంవత్సరాల కాలంలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరలా ముఖ్యమంత్రి కావాలని, దీనికి వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, నవరత్న పథకాలను ప్రజల్లోకి వెళ్లేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్, ఏఎంసి చైర్మన్ కోటిపల్లి బాబు, జేసిఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్ కుమార్, తోట బోగయ్య, పోలిశెట్టి దాసు, గూడూరి ఓంకార్, నూకల కనకారావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

ఏలూరు జిల్లా నిడమర్రు మండలం బువ్వనపల్లి గ్రామానికి చెందిన పుప్పాల పుండరీకాక్షుడు తండ్రి పుప్పాల హేమ సుందర వెంకట రమణ అను నేను యొక్క ఒరిజినల్ దస్తావేజులు గణపవరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో నా పేరున రిజిస్టర్ కాబడిన క్రయ దస్తావేజు నెంబర్ 1418/2015 కలిగి ఉన్న దస్తావేజులు ది.10-09-2023 తేదీన జిరాక్స్ తీయించడానికి బ్యాగులో పెట్టుకుని మా ఇంటి నుండి బువ్వనపల్లి సెంటర్‌కు వస్తుండగా మార్గమధ్యలో పడిపోయినవి. ఎవరికైనా దొరికిన ఎడల నా అడ్రస్ అందజేయగలరు.

పుప్పాల పుండరీకాక్షుడు,
తండ్రి పుప్పాల హేమ సుందర వెంకట రమణ,
డోర్ నెంబర్ 4 -84/1, అడవికొలను రోడ్డు,
బువ్వనపల్లి గ్రామం, నిడమర్రు మండలం,
ఏలూరు జిల్లా 534198,
సెల్ నెంబర్: 9848369999.

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

ఏలూరు జిల్లా నిడమర్రు మండలం బువ్వనపల్లి గ్రామానికి చెందిన పుప్పాల ప్రజ్ఞ, తండ్రి పుప్పాల శ్రీనివాసరావు అను నేను యొక్క ఒరిజినల్ దస్తావేజులు గణపవరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో నా పేరున రిజిస్టర్ కాబడిన క్రయ దస్తావేజు నెంబర్ 1423/2015 కలిగి ఉన్న దస్తావేజులు ది.10-09-2023 తేదీన జిరాక్స్ తీయించడానికి బ్యాగులో పెట్టుకుని మా ఇంటి నుండి బువ్వనపల్లి సెంటర్‌కు వస్తుండగా మార్గమధ్యలో పడిపోయినవి. ఎవరికైనా దొరికిన ఎడల నా అడ్రస్ అందజేయగలరు.

పుప్పాల ప్రజ్ఞ,
తండ్రి పుప్పాల శ్రీనివాసరావు,
డోర్ నెంబర్ 4 -106, అడవికొలనురోడ్డు,
బువ్వనపల్లి గ్రామం, నిడమర్రు మండలం,
ఏలూరు జిల్లా 534198,
సెల్ నెంబర్: 9885067777.

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

ఏలూరు జిల్లా నిడమర్రు మండలం బువ్వనపల్లి గ్రామానికి చెందిన పుప్పాల స్నిగ్ధ తండ్రి పుప్పాల శ్రీనివాసరావు అను నేను యొక్క ఒరిజినల్ దస్తావేజులు గణపవరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో నా పేరున రిజిస్టర్ కాబడిన క్రయ దస్తావేజు నెంబర్ 1420/2015 కలిగి ఉన్న దస్తావేజులు ది.10-09-2023 తేదీన జిరాక్స్ తీయించడానికి బ్యాగులో పెట్టుకుని మా ఇంటి నుండి బువ్వనపల్లి సెంటర్‌కు వస్తుండగా మార్గమధ్యలో పడిపోయినవి. ఎవరికైనా దొరికిన ఎడల నా అడ్రస్ అందజేయగలరు.

పుప్పాల స్నిగ్ధ,
తండ్రి పుప్పాల శ్రీనివాసరావు,
డోర్ నెంబర్ 4 -106, అడవికొలనురోడ్డు,
బువ్వనపల్లి గ్రామం, నిడమర్రు మండలం,
ఏలూరు జిల్లా 534198,
సెల్ నెంబర్: 9885067777.

బహిరంగ పత్రిక ప్రకటన

నా యొక్క క్లైంట్ ఏలూరు జిల్లా నిడమర్రు మండలం బువ్వనపల్లి గ్రామానికి చెందిన పుప్పాల కార్తీక్ చంద్ర రామమూర్తి, తండ్రి పుప్పాల మోహన్ రామచంద్రరావు అను వారి యొక్క ఒరిజినల్ దస్తావేజులు గణపవరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో వారి పేరున రిజిస్టర్ కాబడిన క్రయ దస్తావేజు నెంబర్ 1422/2015 కలిగి ఉన్న దస్తావేజులు ది.10-09-2023 తేదీన జిరాక్స్ తీయించడానికి బ్యాగులో పెట్టుకుని వారి ఇంటినుండి బువ్వనపల్లి సెంటర్‌కు వస్తుండగా మార్గమధ్యలో పడిపోయినవి. ఎవరికైనా దొరికిన ఎడల నా అడ్రస్‌కు అందజేయగలరు. నిడమర్రు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసు వారు నాన్ ట్రేసింగ్ సర్టిఫికేట్ ఇవ్వడం జరిగింది.నా క్లైంట్ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఏలూరు బ్రాంచ్‌లో తనఖా పెట్టి లోను తీసుకోవడం జరుగుతుంది. ఈ విషయంపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే ఈ ప్రకటన తేదీ నుండి 7 రోజులు లోగా ఈ దిగువ చిరునామాకు రిజిస్టర్ పోస్టు (తిరుగు రసీదు) ద్వారా తెలియజేయవలసిందిగా కోరడమైనది. సదరు గడువు తేదీలోగా చట్ట ప్రకారం చెల్లదగు ఎటువంటి అభ్యంతరాలు గాని ఆక్షేపణలు గానీ క్లైములు గాని రానిఎడల నా క్లైంట్ బ్యాంకు వారు ఈ దిగువ షెడ్యూల్ దాఖలు ఆస్తిని నిర్వివాద నిష్పేచి ఆస్తిగా భావించి సదరు ఆస్తిని తనఖా చేసుకోగలరు. గడువు తేదీ తరువాత వచ్చిన క్లైములు నా క్లైంట్‌కు గాని, బ్యాంకుగాని ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని ఏ విధంగానో బైండ్ చేయ జాలవు అని తెలియజేస్తున్నాను.
షెడ్యూల్ : ఏలూరు జిల్లా నిడమర్రు మండలం గణపవరం స.డి.లోని బువ్వనపల్లి మేజర్ పంచాయతీ బువ్వనపల్లి గ్రామం స. నెం. 260/4 ప్రస్తుతం డో. నెం. 3-249 రు గల ఇంటికి సమీపమునగల ఖాళీ స్థలమునకు నాలుగు ప్రతులు మధ్యన 36.3 గజాల స్థలం కలదు.

రామారావు ఎన్, BSC,BL,
అడ్వకేట్, ఆర్.ఆర్. పేట,
ఏలూరు-534002,
సెల్ : 8879502499.
తేదీ: 08-10-2023
ఏలూరు.

బహిరంగ పత్రిక ప్రకటన

నా యొక్క క్లైంట్ ఏలూరు జిల్లా నిడమర్రు మండలం బువ్వనపల్లి గ్రామానికి చెందిన పుప్పాల పుండరీకాక్షుడు, తండ్రి పుప్పాల మోహన్ రామచంద్రరావు అను వారి యొక్క ఒరిజినల్ దస్తావేజులు గణపవరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో వారి పేరున రిజిస్టర్ కాబడిన క్రయ దస్తావేజు నెంబర్ 1419/2015 కలిగి ఉన్న దస్తావేజులు ది.10-09-2023 తేదీన జిరాక్స్ తీయించడానికి బ్యాగులో పెట్టుకుని వారి ఇంటినుండి బువ్వనపల్లి సెంటర్‌కు వస్తుండగా మార్గమధ్యలో పడిపోయినవి. ఎవరికైనా దొరికిన ఎడల నా అడ్రస్‌కు అందజేయగలరు. నిడమర్రు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసు వారు నాన్ ట్రేసింగ్ సర్టిఫికేట్ ఇవ్వడం జరిగింది. నా క్లైంట్ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఏలూరు బ్రాంచ్‌లో తనఖా పెట్టి లోను తీసుకోవడం జరుగుతుంది. ఈ విషయంపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే ఈ ప్రకటన తేదీ నుండి 7 రోజులు లోగా ఈ దిగువ చిరునామాకు రిజిస్టర్ పోస్టు (తిరుగు రసీదు) ద్వారా తెలియజేయవలసిందిగా కోరడమైనది. సదరు గడువు తేదీలోగా చట్ట ప్రకారం చెల్లదగు ఎటువంటి అభ్యంతరాలు గాని ఆక్షేపణలు గానీ క్లైములు గాని రానిఎడల నా క్లైంట్ బ్యాంకు వారు ఈ దిగువ షెడ్యూల్ దాఖలు ఆస్తిని నిర్వివాద నిష్పేచి ఆస్తిగా భావించి సదరు ఆస్తిని తనఖా చేసుకోగలరు. గడువు తేదీ తరువాత వచ్చిన క్లైములు నా క్లైంట్‌కు గాని, బ్యాంకుగాని ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని ఏ విధంగానో బైండ్ చేయ జాలవు అని తెలియజేస్తున్నాను.
షెడ్యూల్ : ఏలూరు జిల్లా నిడమర్రు మండలం గణపవరం స.డి. లోని బువ్వనపల్లి మేజర్ పంచాయతీ బువ్వనపల్లి గ్రామం స. నెం. 260/4, ప్రస్తుతం డో. నెం. 3-249 రు గల ఇంటికి సమీపమునగల ఖాళీ స్థలమునకు నాలుగు ప్రతులు మధ్యన 37.3 గజాల స్థలం కలదు.

రామారావు ఎన్, BSC, BL,
అడ్వకేట్, ఆర్.ఆర్. పేట,
ఏలూరు-534002,
సెల్ : 8879502499.
తేదీ: 08-10-2023
ఏలూరు.

బహిరంగ పత్రిక ప్రకటన

నా యొక్క క్లైంట్ ఏలూరు జిల్లా నిడమర్రు మండలం బువ్వనపల్లి గ్రామానికి చెందిన పుప్పాల వెంకటేశ్వరరావు, తండ్రి పుప్పాల మోహన్ రామచంద్రరావు అను వారి యొక్క ఒరిజినల్ దస్తావేజులు గణపవరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో వారి పేరున రిజిస్టర్ కాబడిన క్రయ దస్తావేజు నెంబర్ 1424/2015 కలిగి ఉన్న దస్తావేజులు ది.10-09-2023 తేదీన జిరాక్స్ తీయించడానికి బ్యాగులో పెట్టుకుని వారి ఇంటినుండి బువ్వనపల్లి సెంటర్‌కు వస్తుండగా మార్గమధ్యలో పడిపోయినవి. ఎవరికైనా దొరికిన ఎడల నా అడ్రస్‌కు అందజేయగలరు. నిడమర్రు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసు వారు నాన్ ట్రేసింగ్ సర్టిఫికేట్ ఇవ్వడం జరిగింది. నా క్లైంట్ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఏలూరు బ్రాంచ్‌లో తనఖా పెట్టి లోను తీసుకోవడం జరుగుతుంది. ఈ విషయంపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే ఈ ప్రకటన తేదీ నుండి 7 రోజులు లోగా ఈ దిగువ చిరునామాకు రిజిస్టర్ పోస్టు (తిరుగు రసీదు) ద్వారా తెలియజేయవలసిందిగా కోరడమైనది. సదరు గడువు తేదీలోగా చట్ట ప్రకారం చెల్లదగు ఎటువంటి అభ్యంతరాలు గాని ఆక్షేపణలు గానీ క్లైములు గాని రానిఎడల నా క్లైంట్ బ్యాంకు వారు ఈ దిగువ షెడ్యూల్ దాఖలు ఆస్తిని నిర్వివాద నిష్పేచి ఆస్తిగా భావించి సదరు ఆస్తిని తనఖా చేసుకోగలరు. గడువు తేదీ తరువాత వచ్చిన క్లైములు నా క్లైంట్‌కు గాని, బ్యాంకుగాని ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని ఏ విధంగానో బైండ్ చేయజాలవు అని తెలియజేస్తున్నాను.
షెడ్యూల్ : ఏలూరు జిల్లా నిడమర్రు మండలం గణపవరం స.డి. లోని బువ్వనపల్లి మేజర్ పంచాయతీ బువ్వనపల్లి గ్రామం స. నెం. 260/4, ప్రస్తుతం డో. నెం. 3-249 రు గల ఇంటికి సమీపమునగల ఖాళీ స్థలమునకు నాలుగు ప్రతులు మధ్యన 36.3 గజాల స్థలం కలదు.

రామారావు ఎన్, BSC, BL,
అడ్వకేట్, ఆర్.ఆర్. పేట,
ఏలూరు-534002,
సెల్ : 8879502499.
తేదీ: 08-10-2023
ఏలూరు.

బహిరంగ పత్రిక ప్రకటన

నా యొక్క క్లైంట్ ఏలూరు జిల్లా నిడమర్రు మండలం బువ్వనపల్లి గ్రామానికి చెందిన పుప్పాల జయ నాగ గౌరీశ్వరి, భర్త పుప్పాల మోహన్ రామచంద్రరావు అను వారి యొక్క ఒరిజినల్ దస్తావేజులు గణపవరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో వారి పేరున రిజిస్టర్ కాబడిన క్రయ దస్తావేజు నెంబర్ 1421/2015 కలిగి ఉన్న దస్తావేజులు ది.10-09-2023 తేదీన జిరాక్స్ తీయించడానికి బ్యాగులో పెట్టుకుని వారి ఇంటినుండి బువ్వనపల్లి సెంటర్‌కు వస్తుండగా మార్గమధ్యలో పడిపోయినవి. ఎవరికైనా దొరికిన ఎడల నా అడ్రస్‌కు అందజేయగలరు. నిడమర్రు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసు వారు నాన్ ట్రేసింగ్ సర్టిఫికేట్ ఇవ్వడం జరిగింది. నా క్లైంట్ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఏలూరు బ్రాంచ్‌లో తనఖా పెట్టి లోను తీసుకోవడం జరుగుతుంది. ఈ విషయంపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే ఈ ప్రకటన తేదీ నుండి 7 రోజులు లోగా ఈ దిగువ చిరునామాకు రిజిస్టర్ పోస్టు (తిరుగు రసీదు) ద్వారా తెలియజేయవలసిందిగా కోరడమైనది. సదరు గడువు తేదీలోగా చట్ట ప్రకారం చెల్లదగు ఎటువంటి అభ్యంతరాలు గాని ఆక్షేపణలు గానీ క్లైములు గాని రానిఎడల నా క్లైంట్ బ్యాంకు వారు ఈ దిగువ షెడ్యూల్ దాఖలు ఆస్తిని నిర్వివాద నిష్పేచి ఆస్తిగా భావించి సదరు ఆస్తిని తనఖా చేసుకోగలరు. గడువు తేదీ తరువాత వచ్చిన క్లైములు నా క్లైంట్‌కు గాని, బ్యాంకుగాని ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని ఏ విధంగానో బైండ్ చేయజాలవు అని తెలియజేస్తున్నాను.
షెడ్యూల్ : ఏలూరు జిల్లా నిడమర్రు మండలం గణపవరం స.డి. లోని బువ్వనపల్లి మేజర్ పంచాయతీ బువ్వనపల్లి గ్రామం స. నెం. 260/4, ప్రస్తుతం డో. నెం. 3-249 రు గల ఇంటికి సమీపమునగల ఖాళీ స్థలమునకు నాలుగు ప్రతులు మధ్యన 40.5 గజాల స్థలం కలదు.

రామారావు ఎన్, BSC, BL,
అడ్వకేట్, ఆర్.ఆర్. పేట,
ఏలూరు-534002,
సెల్ : 8879502499.
తేదీ: 08-10-2023
ఏలూరు.

మేరీ మాత ఆలయానికి మోకాళ్లపై ఎక్కిన గోకవరం టీడీపీ నాయకులు

విశాలాంధ్ర బ్యూరో -దేవరపల్లి, గోకవరం : చంద్రబాబు అక్రమ అరెస్టు నిరసనగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆశీస్సులతో జగ్గంపేట నియోజకవర్గం గోకవరం మండలం గోకవరం తెదేపా నాయకులు వినూత్నమైన నిరసన కార్యక్రమం చేపట్టారు. గోకవరం గ్రామ ప్రధాన కార్యదర్శి గొన్నూరి లాజర్, యువ నాయకులు చీకట్ల సత్యానందం చంద్రబాబు అక్టోబర్ 9వ తేదీ సోమవారం విడుదల అవ్వాలని కోరుతూ గౌరీపట్నం నిర్మలగిరి మేరీ మాత పుణ్యక్షేత్రమునందు కొండపైకి మోకాళ్ళ మీద ఎక్కి ప్రార్థనలు జరిపి జరిపారు. అన్యాయంగా చంద్రబాబు ని అరెస్ట్ చేసిన ఎప్పటికైనా న్యాయమే జయిస్తుందని చంద్రబాబు దిగ్విజయంగా విడుదల పొందుతారని కడిగిన ఆణిముత్యముల తిరిగి వస్తారని మ్రొక్కు తీర్చుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎంపీపీ ఈది రత్నజ్యోతిఅశోక్, మండల తెలుగు యువత అధ్యక్షులు గుండా శివప్రసాద్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మోర్తా చిట్టి బాబు, మండల రైతు అధ్యక్షులు చింతల రామకృష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అనంతరం సత్యానందం మేరీ మాత గుడికి ఐదువేల రూపాయలు కానుక సమర్పించారు.

బల్లిపాడులో పసుపు స్నానం

విశాలాంధ్ర - తాళ్లపూడి : చంద్రబాబు ది అక్రమ అరెస్ట్, ధర్మాన్ని, న్యాయాన్ని కూడా ప్రభుత్వం కలుషితం చేస్తోందని పేర్కొంటూ పలువురు టీడీపీ నాయకులు ప్రసంగాలలో పేర్కొన్నారు. చంద్రబాబు వెంటనే విడుదల కావాలని కోరుతూ తాళ్ళపూడి మండల యువగళ ఆధ్వర్యంలో బల్లిపాడు రామాలయం వద్ద ఆదివారం పూజా కార్యక్రమాలను నిర్వహించారు. విచ్చేసిన ద్విసభ్య కమిటీ నాయకులు కంటమని రామకృష్ణ మాట్లాడుతూ, స్కిల్ డెవలప్మెంట్ స్కీం లో స్కామ్ లేదని, ఒక్కక్క సారి ఒక్కలా మాట్లాడుతున్నారని, ఏ.పి ముఖ్యమంత్రి జగన్ ఆడిస్తున్న నాటకమని అన్నారు. కొవ్వూరు మున్సిపల్ మాజీ చైర్మన్ సూరపనేని చిన్ని మాట్లాడుతూ చంద్రబాబు అరెస్ట్ పట్ల తీవ్ర నిరసన తెలియ చేస్తూ, దేశ విదేశాల్లో ఉన్న బాబు అభిమానులు బాబుకు మేము సైతం అంటూ మద్దతు తెలుపుతూన్నారని అన్నారు. తాళ్ళపూడి మండల యువగలం నాయకులు కాకర్ల సత్యేంద్ర మాట్లాడుతూ, చంద్ర బాబు అరెస్టను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు మాజీ జెడ్పిటిసి శ్రీదేవి, తాళ్ళపూడి మండలం లోని నాయకులు అనపర్తి ప్రసాద్, సుబ్ర హ్మణ్యం, కాకర్ల శ్రీను, కూచిపూడి గణపతి కృష్ణ, తీగిరిపల్లి కనకరత్నం పాల్గొన్నారు.

తాడిపర్రు అన్న సమారాధనలో కుందుల

విశాలాంధ్ర - ఉండ్రాజవరం : మండలంలోని, తాడిపర్రు గ్రామ కాపుల వరసిద్ధి వినాయకుని దేవా లయం గ్రామ కమిటీ ఆహ్వానం మేరకు ఆదివారం నిడదవోలు నియో జకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కుందుల వీర వెంకట సత్యనారాయణ వరసిద్ధి వినాయకుడిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీ సభ్యులు కుందులకు శాలువ కప్పి సన్మానం చేశారు. అనంతరం ఆలయం వద్ద నిర్వహిస్తున్న అన్న సమారాధన లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో గ్రామ తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, గ్రామ స్తులు, సుమారు నాలుగువేల మంది భక్తులు పాల్గొన్నారు.

సినీ గేయ రచయిత శ్రీనివాస్ సూర్యని సన్మానించిన కోనసీమ ఫిల్మ్ అసోసియేషన్ సభ్యులు

విశాలాంధ్ర - అమలాపురం : వర్ధమాన సినీ గేయ రచయిత, అక్షర మయూరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శ్రీనివాస్ సూర్య తాజాగా సాహిత్యం అందించిన మిస్టరీ, ఒక్కడే 1 చిత్రాలు ఈ దసరాకి విడుదలవుతున్న నేపథ్యంలో కోనసీమ ఫిల్మ్ అసోసియేషన్ అధ్యక్షులు గనిశెట్టి రమణ్ లాల్ ఆధ్వర్యంలో అసోసియేషన్ సభ్యులు శ్రీనివాస్ సూర్యని పూలమాలతో ఘనంగా సత్కరించారు. కోనసీమ ఫిల్మ్ అసోసియేషన్ అధ్యక్షులు గనిశెట్టి రమణ్ లాల్ మాట్లాడుతూ అందరితోను కలిసిపోయే మంచి మనసున్న మనస్తత్వం కలిగిన శ్రీనివాస్ సూర్య మన కోనసీమ ప్రాంతం నుండి సినీ గేయ రచయితగా వెలుగొందడం ఆనందకరమైన విషయమని, అంతేకాకుండా నటుడిగా కూడా చిన్న చిన్న పాత్రలతో తనలోని ప్రతిభను చాటుకుంటున్నారనీ, ఇటీవలే శ్రీనివాస్ సూర్య రాసిన పాటలను జేడీ లక్ష్మీనారాయణ, చంద్రబోస్ వంటివారు మెచ్చుకోవడం ఆనందించ తగ్గ విషయమని ఆయన మరిన్ని చిత్రాలకు గేయాలు సమకూర్చి ఉత్తమ గేయ రచయితగా వెండితెరపై వెలగాలని ఆకాంక్షిస్తున్నా నన్నారు. ఈ కార్యక్రమంలో గనిశెట్టి రమణ్ లాల్, కుమార్, భద్రాజీ, ఎరుబండి చంటి, దుర్గారావు, ఆదుర్తి శ్రీనివాస్, నాయుడు వెంకీ, దాస్ పాల్గొన్నారు.

సీనియర్ పాత్రికేయుడు రాంబాబుకు చల్లగాలి సేవ పురస్కారం

విశాలాంధ్ర - కొత్తపేట : గత 36 సంవత్సరాలుగా పాత్రికేయ రంగంలో విశేష సేవలు అందించిన కొత్తపేటకు చెందిన సీనియర్ పాత్రికేయుడు జగతా శ్రీరామచంద్రమూర్తి (రాంబాబు)కు చల్లగాలి సేవ పురస్కారం లభించింది. రాజమహేంద్రవరానికి చెందిన ప్రముఖ మెజీషియన్ శ్రీనివాస్ వర్మ శనివారం మండల పరిధిలోని వాడపాలెంలోని డాక్టర్ పెద్దింటి రామం స్వగృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాంబాబుకు పురస్కారాన్ని అందజేశారు. కొత్తపేటకు చెందిన రాంబాబు పాత్రికేయ రంగంలోనే కాక ఇతర రంగంలో కూడా ఇతోతికంగా పలు సేవలు అందించారు. రాంబాబుకు కళలతో ప్రావీణ్యత ఉంది. కలలకు పేద కళాకారులకు రాంబాబు చేయూతనిస్తూ ఉంటారు. ఎవరికి ఏ ఆపద వచ్చిన వెంటనే స్పందించే గుణం రాంబాబుకు వెన్నతో పెట్టిన విద్య, ఇలాంటి సీనియర్ పాత్రికేయులకు ఎన్ని అవార్డు ఇచ్చిన తక్కు వేనని డాక్టర్ పెద్దింటి రామం అన్నారు. శనివారం మెజీషియన్ శ్రీనివాస్ వర్మ, డాక్టర్ పెద్దింటి రామం, ఉపాధ్యాయురాలు కళ్యాణి రాంబాబుకు చల్లగాలి సేవా పురస్కారాన్ని అందించి ఘనంగా సత్కరించారు. తండ్రి పెద్ద కాపు ప్రముఖ రంగస్థల నటులు కావడంతో రాంబాబుకు కళలతో ఎనలేని సంబంధం ఉంది.

సముద్రానికి గండి కొట్టారు

- అధికారులు చోద్యం చూశారు
- గచ్చకాయలపోర మొగ వద్ద గండి భయం

విశాలాంధ్ర - కాట్రేనికోన : ప్రజలు తమ స్వార్థం కోసం ప్రకృతిలోని ఇసుక, మట్టి, కొండలు, అడవులతో పాటు సహజ సిద్ధంగా ఏర్పడిన సముద్రాన్ని కూడా వదలడం లేదు. కూనవరం స్ట్రెయిట్ సముద్రంలో కలిసే కాట్రేనికోన మండలం, గచ్చకాయల పోర మొగ వద్ద ఇటీవల వందలాది ట్రాక్టర్ల సముద్రపు ఇసుకను ట్రాక్టర్ల ద్వారా గచ్చకాయలపోరలోని నివాసాల వద్ద మెరక చేసుకునేందుకు తరలించికుపోయిన సంఘటన మరువకు ముందే తాజాగా స్థానిక మత్స్యకారులు గచ్చకాయల పోర మొగ వద్ద సముద్రానికి గండి కొట్టారు. వీరికి పర్యావరణ అనుమతులు అవసరం లేదు. కనీసం సంబంధిత శాఖ లేదా స్థానిక రెవెన్యూ, మత్స్యశాఖ అధికారులు అనుమతి లేకుండా ఇష్టారాజ్యంగా సముద్రాన్ని తవ్వేశారు. భారీ ప్రొక్లైన్లతో వందల మీటర్ల పొడవునా సముద్రం వరకు గాడిగా తవ్వుకుపోయి అక్కడ సముద్రపు గట్టును కబలించారు. ఇసుక గుట్టలు పేర్చారు. దీంతో అటు పోటుల వల్ల సముద్రంలోని జల సంపద కూనవరం స్ట్రెయిట్ కట్‌లోకి వచ్చి అటు నిమ్మకాయల కొత్తపల్లి, ఇటు గచ్చకాయల పోర, నాగపట్నం రాజానగరం, పల్లం వరకు మత్స్యకారులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని వారి ఉద్దేశం. కూనవరం స్ట్రెయిట్ కట్‌లో ఏర్పాటు చేసిన వలకట్ల ద్వారా గచ్చకాయలు పోర, ఎన్ కొత్తపల్లి తదితర మత్స్యకారగ్రామాలకు ఏటా లక్షలాది రూపాయలు ఆదాయం సమకూరుతోంది. వలకట్లు నిర్వహణకు మత్స్యకారులే వేలంపాటలు నిర్వహిస్తారు. అలాగే రోజు వేటాడుకుని జీవనం సాగించే మత్స్యకారులకు ఉపాధి కలిగి ఎంత గానో ప్రయోజనం కలుగుతుంది. ఏటా ఇక్కడ ఇసుక మేటలు వేయటం, కొట్టుకుపోవడం సహజ సిద్ధంగా జరుగుతూ ఉంటుంది. అయితే సంబంధిత శాఖ అధికారుల అనుమతులు, పర్యవేక్షణ లేకుండా సముద్రానికి గండి కొట్టడం విమర్శలకు దారితీస్తోంది. ఒక్కోసారి సముద్రం నీరు ఉప్పొంగి స్లైట్ కట్టు, పర్ర ద్వారా వరి చేలు, ఆక్వా చెరువులు మునిగిపోయి నష్టపోతున్నామని కొంతకాలంగా రైతులు ఆందోళన చెందుతున్నారు. అలాగే పకృత వైపరీత్యాలు సమయంలో గ్రామాలు ముంపుకు గురి అయ్యే ప్రమాదమూ లేకపోలేదు. సముద్రం సమీపంలో పనులు చేయాలంటే తప్పని సరిగా కేంద్రపర్యావరణ శాఖ అనుమతులు తీసుకోవాల్సింద గచ్చకాయల పోర మొగ వద్ద రాత్రింబవళ్లు ప్రొక్లైన్లతో సముద్రాన్ని తవ్వేసినా రెవెన్యూ, మత్స్యశాఖ అధికారులు చోద్యం చూశారని చెప్పాలి. జరగాల్సిందల్లా పని జరిగిపోయిన తర్వాత చివరిలో వెళ్లిన రెవిన్యూ అధికారులు మొక్కుబడిగా పని ఆపడం కొసమెరుపు. భారీ స్థాయిలో పది రోజులు పాటు ప్రొక్లైన్లతో ఇసుకను భారీగా తవ్వి గుట్టలుగా పేర్చిన అధికారులు అటువైపు కన్నెత్తి చూడక పోవడం వల్ల పలు అనుమానాలు దారితీ స్తోంది. ఇక్కడ మొగ తవ్వటానికి మత్స్యకారులు 10 లక్షల రూపాయలకు పైగా అనధికారికంగా వెచ్చించి నట్లు తెలిసింది. ఈ పనులు సజావుగా సాగేందుకు అధికారులకు ముడుపులు అందినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇకనైనా ప్రజా రక్షణ దృష్ట్యా ప్రభుత్వమే ముందు జాగ్రత్తగా ప్రణాళిక బద్ధంగా గచ్చకాయల పోర మొగ వద్ద పనులు చేపట్టి మత్స్యకారులు, రైతులకు ప్రయోజనం చేకూర్చాలని, గ్రామాల ప్రజలను పకృతి వైపరీత్యాల నుంచి కాపాడాలని సర్వత్ర కోరుతున్నారు.

పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలు అమలుపై సమీక్ష

విశాలాంధ్ర - సామర్లకోట : ప్రభుత్వ ఆదేశాల మేరకు సామర్లకోట ఎంపీడీవో కార్యా లయం చాంబర్లో శనివారం సాయంత్రం గ్రామ పంచాయతీల అభివృద్ధి కార్యాచరణ ప్రణాలికలు అమలుపై సమీక్ష సమావేశం ఎంపీడీవో డీ శ్రీలలిత, మండల విస్తరణ అధికారి హరికృష్ణ సత్య రెడ్డి నిర్వహించారు. ప్రతీ గ్రామానికి వివిధ శాఖలకు చెంది అభివృద్ధి నిధులతో బాటూ పంచాయతీ జనరల్ నిధులు ఉన్నందున వాటితో ప్రజలకు అవసరమయ్యే అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రాధాన్యతాక్రమం నిర్దేశించుకోవాలని ఎంపీడీవో శ్రీలలిత సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

శౌర్య జాగరణ యాత్ర

విశాలాంధ్ర - కొత్తపేట : విశ్వహిందూ పరిషత్ షష్టబ్ది మహోత్సవం, విశ్వహిందూ పరిషత్ ఏర్పాటు చేసి 60 సంవత్సరాలు అడుగుపెట్టిన సందర్భంగా ఆదివారం కొత్తపేటలో సౌర్య జాగరణ యాత్ర నిర్వహించారు. మాతా గోమాత భూమాత మాతృభూమి మత మందిరాలు ధార్మిక గ్రంథాలు మొదలగు హిందూ మహా బిందువుల రక్షణ కోసం హిందువుల ధర్మబద్ధమైన హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తున్న విశ్వహిందూ పరిషత్ 1964 ఆగస్టు 29 శ్రీకృష్ణాష్టమి స్థాపించబడి 59 సంవత్సరాలు పూర్తి చేసుకుని 60 సంవత్సరాలు వచ్చిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా విశ్వహిందూ పరిషత్ జాగరణయాత్ర నిర్వహిస్తున్నారని విశ్వ హిందు పరిషత్ జిల్లా అధ్యక్షులు అక్కిరెడ్డి సుబ్రహ్మణ్యం బజరంగ్ దళ్ అధ్యక్షులు సిరంగు నాయుడుతెలిపారు. ఈ మహోన్నత లక్ష్య సాధన కోసం హిందూ విశ్వహిందూ పరిషత్ విభాగమైన భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని అక్టోబర్ 14 వరకు పర్యటిస్తారని తెలిపారు. స్వాగతం పలికిన వారు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం, టీచర్స్ సెల్ కన్వీనర్ ఇళ్ల సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు మద్యం రెడ్డి శ్రీనివాసరావు, బిజెపి మండల అధ్యక్షులు పాలాటి మాధవస్వామి, ములుగు శ్రీను, కోటిపల్లి సుబ్రమణ్యం, పొలుగుపాటి శ్రీను, టి ఆంజనేయులు కే శివ, ఎల్‌బిసి శర్మ తదితర నాయకులు, హిందూ బందువులు స్వాగతం పలికారు.

ఈ పుట్టినరోజు నుండైనా దృష్టి సారించాలి

-ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన నెహ్రూ

విశాలాంధ్ర - జగ్గంపేట : ఈ పుట్టినరోజు నుండైనా నియోజ వర్గంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలపై ఎమ్మెల్యే దృష్టి సారించా లని టిడిపి రాష్ట్ర ఉపాధ్య క్షులు జ్యోతుల నెహ్రూ హితవు పలికారు. నియోజవర్గ పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా ఎమ్మెల్యే చంటి బాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. నిధులు మంజూరై కొన్ని, మంజూరు కాక కొన్ని నియోజకవర్గంలో పనులు ఉన్నాయని వాటిని వచ్చే ఆరు నెలల్లో పూర్తి చేయాలని నెహ్రూ డిమాండ్ చేశారు. పుష్కర ఎత్తిపోతల పథకం తాళ్ళూరు లిఫ్టుకు పనులు చేసి ఆర్భాటంగా జిల్లా కలెక్టర్‌చే ప్రారంభించారన్నారు. అయితే అది రెండు రోజులకే ఆగిపోయి యధాతధంగా పనిచేయటలేదన్నారు. ఇప్పుడైనా జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే దృష్టి సారించి తాత్కాలిక పనులకు సిఎస్ఆర్ నిధులు జిల్లా కలెక్టర్ మంజూరు చేయాలన్నారు. అలా పనులు పూర్తీ చేసి నీరు విడుదల చేస్తే 10 వేల ఎకరాలకైన సాగు అవుతుందన్నారు. అలాగే నిధులు మంజూరై పనులు పూర్తి కానీ వాటిని పూర్తి చేయించాలన్నారు. గతంలో రామవరం, ఇర్రిపాక రోడ్డుకు రూ.8 కోట్లు నిధులు మంజూరు చేయడంతో కాంట్రాక్టర్ 50 శాతం పైబడి పనులు పూర్తి చెస్తే, మిగిలిన 45 శాతం పనులు పూర్తి చేయించలేని పరిస్థితుల్లో ప్రభుత్వం ఉందన్నారు. అలాగే రామవరం, రాజుపాలెం రోడ్డు, కాట్రవులపల్లి నుండి కాకినాడ వెళ్ళే రోడ్డు, మల్లిశాల నుండి రోడ్డు గోకవరం వెళ్ళే రోడ్డు పనులు చేపట్టేలా ఎమ్మెల్యే దృష్టి సారించాలని నెహ్రూ డిమాండ్ చేశారు. మల్లవరం ప్రోజెక్టుకు 130 కోట్లు నిధులు మంజూరై ఉన్నాయని, అవి పనులు పూర్తి చెస్తే 9 వేల ఎకరాలకు నీరు అందుతుందన్నారు. ఆ ప్రోజెక్టును పూర్తి చేయాలనీ డిమాండ్ చేశారు. గోకవరం నుండి రంపచోడవరం వెళ్ళే రహదారిలో ఒంపుగా ఉన్న కల్వర్టు స్థానంలో ఇప్పుడు కల్వర్టు నిర్మించేందుకు ఎమ్మెల్యే చొరవ తీసుకున్నందుకు అభినందించారు. ఐతే ఆ కల్వర్టు ను ఒంపులు లేకుండా నిలువుగా వేసేవిధంగా ఎమ్మెల్యే దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 38 లక్షల ఇళ్ళ స్థలాలు ఇచ్చామని ఆర్భాటంగా చెబుతున్నారని, ఎక్కడ ఎంతమందికి పట్టాలు ఇచ్చారు, ఎంతమంది స్థలాలు చూపించారు, ఎమ్మెల్యే స్వగ్రామం, అలాగే నా స్వగ్రామమైన ఇర్రిపాకలో ఇప్పటి వరకూ ఇళ్ల స్థలాలు చూపించిన దాఖలాలు లేవన్నారు.

శ్వాస మీద ధ్యాస ఉంచి ధ్యానం చేయాలి

విశాలాంధ్ర, వీరవాసరం: ప్రతి ఒక్కరూ బ్రహ్మర్షి పత్రీజీ ప్రభోదించిన శ్వాస మీద ధ్యాస ఉంచి ధ్యానం చేయాలని, మాట మీద ధ్యాస ఉంచి మాట్లాడాలని, ధ్యానం సర్వరోగ నివారణి, ధ్యానం సర్వ భోగకారిణి, ధ్యానం సత్య జ్ఞాన ప్రసాదిని అన్నారు. స్థానిక సీతారామస్వామి దేవస్థానం ప్రాంగణంలో వీరవాసరం మండల పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత ధ్యాన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పిరమిడ్ జ్ఞాన రత్నాలు, రామాయణంలో పాత్రలు, బుద్ధుని అష్టాంగ మార్గం, సంకల్పశక్తి గూర్చి వివరించారు. ప్రతిఒక్కరూ ధ్యాన సాధనతోపాటు స్వాధ్యాయం, సజ్జన సాంగత్యం, సేవా కార్యక్రమాలు చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కో-ఆర్డినేటర్ కెవిడి ప్రసాద్, ఎం .కృష్ణారావు, సన్నిధి ఉదయ్, కె.మోహన్, వర్రి కృష్ణవేణి, సబ్బారపు కమల, బ్రమరాంబ, బోళం యర్రాయమ్మ, జామి పైడమ్మ, బుడబళ్ళ శ్రీదేవి తదితరులు పాల్గొని సామూహిక ధ్యానం చేసారు.

రహదారి పూర్తిగా పాడైనా పట్టించుకోరా?

విశాలాంధ్ర - ఏలూరు: రహదారిపై పెద్ద పెద్ద గోతులు పడి పూర్తిగా పాడైపోయి ప్రయాణం చేయడానికి అను వుగా లేకపోవడంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని 6వ డివిజన్ ఫీల్ హౌస్ పేట ప్రాంతం వాసులు పాడైన సామాగ్రిని రోడ్డుకి అడ్డుగా పెట్టి ఆదివారం ఆందోళన చేపట్టారు.గత పదేళ్ల క్రితం నుండి ఈ రహదారి ఎటువంటి అభివృద్ధికి నోచుకో లేదని అనేక సార్లు స్థానిక ప్రజాప్రతినిధు లకు,అధికారులు ..పాడైపోయినా రహదారిని పట్టించుకోవాలని వేడుకున్నా ఫలితం శూన్యం అని ఆవేదన వ్యక్తం చేశారు.కనీసం మరమ్మతులు కూడా చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఈ రహదారిపై స్థానికులు గుంటల్లో చేపలు పడుతూ..మంచంపై రోడ్డు మధ్యలో పడుకుని నిరసనలు కూడా తెలిపారన్నారు. టిడిపి, జనసేన నేతలు రహదారిని నిర్మించాలని ప్రత్యక్ష ఆందోళనలు కూడా చేపట్టారన్నారు. అయినా స్థానిక ప్రజాప్రతిని ధులు పట్టించు కొకపోవడంతో ఈ ఆందోళన చేపడుతున్నట్లు స్థానికులు తెలిపారు. ఇకనైనా అధికారులు పునర్ నిర్మించాలని కోరారు.

టీవీలకు అతుక్కుపోయిన క్రీడాభిమానులు

విశాలాంధ్ర - లింగపాలెం : వరల్డ్‌కప్ క్రికెట్ మ్యాచ్‌లో ఆదివారం ఇండియా-ఆస్ట్రేలియా మధ్య పోటీని క్రీడాభిమానులు టీవీలకు అతుక్కుపోయి వీక్షించారు. ఇండియాలో జరుగుతున్న ఈ పోటీలలో మొదటి మ్యాచ్ ఇండియా ఆడుతుండటంతో క్రికెట్ అభిమానులు సందడి చేశారు. ఈ మ్యాచ్‌పై భారీగా బెట్టింగులు జరిగాయి. దేశం పట్ల అభిమానం ఉన్న వారు ఇండియా గెలవాలంటూ పూజలు, ప్రార్ధనలు చేశారు. మ్యాచ్ ముగిసేంత వరకు టీవీల ముందే ఉన్నారు.

నాగేంద్రనాథ్ లేని లోటు తీరనిది

- రైతు నాయకుడు చినమిల్లి

విశాలాంధ్ర - కలిదిండి: రైతు సమస్యల పరిష్కారానికి 40 ఏళ్లుగా నిరంతరం పోరాటం చేసిన రైతాంగ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు యర్నేని. నాగేంద్ర నాథ్ లేని లోటు తీరనిది అని పశ్చిమగోదావరి జిల్లా కొప్పర్రు గ్రామానికి చెందిన రైతు నాయకుడు చినమిల్లి. వీరబాబు పేర్కొన్నారు. ఆదివారం కలిదిండి మండలం కొండూరు గ్రామంలో నిర్వహించిన నాగేంద్రనాథ్ సంస్మరణ సభలో వీరబాబు పాల్గొని నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో రైతు సమస్యల పరిష్కారానికి నాగేంద్ర నాథ్ చేపట్టిన అనేక పోరాటాల్లో ఆయన వెంట నడిచినట్టు తెలిపారు. రైతుల సంక్షేమానికి ఆయన చేసిన కృషి రాష్ట్ర వ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది అన్నారు.రాజకీయాలకు అతీతంగా ఆయన అందించిన స్ఫూర్తిని నేటి తరాలు అందుపుచ్చుకోవాలని సూచించారు. మాజీ మంత్రులు కామినేని. శ్రీనివాస్, వడ్డే. శోభనాద్రీశ్వరరావు, మాగంటి. వెంకటేశ్వరరావు (బాబు) యలమంచిలి. శివాజీ, మాజీ ఎమ్మెల్యే జయమంగళ. వెంకటరమణ, కమ్మిలి. విఠల్, నాగిరెడ్డి, చలసాని. శ్రీనివాస్, చంగల్ రెడ్డి, రైతు నేస్తం వెంకటేశ్వరరావు తదితరులు నాగేంద్రనాథ్ తో తమకు ఉన్న అనుబంధాన్ని వివరిస్తూ ప్రగాఢ సంతాపం తెలియజేశారు..

కులం పేరుతో ధూషణ - ఇద్దరిపై కేసు నమోదు

విశాలాంధ్ర-టి నరసాపురం: కులం పేరుతో ధూషించిన ఇద్దరు వ్యక్తుల పై కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ బి సురేంద్ర కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మక్కినవారిగూడెం గ్రామానికి చెందిన బోడా వెంకటేశ్వరరావు పిన్నమనేని మురళి గారి వద్ద కమతం పని చేస్తున్నాడు. హైస్కూల్ రోడ్డులో తుక్కు బాగా పెరిగి పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని మురళి ఈ నెల 2వ తేదీన రోడ్డుకిరువైపులా కలుపు మందు కొట్టించాడు.ఈ నేపథ్యంలో అదే గ్రామానికి చెందిన మాలెంపాటి హరిబాబు అతని కుమారుడు సంజయ్‌లు ఈ నెల 5వ తేదీన కలుపు మందు కొట్టిన వెంకటేశ్వ రరావు పిలిచి కులం పేరుతో దూషించి చేతులతో కొట్టారు.వెంకటేశ్వర రావు ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ప్రథమ చికిత్స కేంద్రానికి మందుల పంపిణీ

విశాలాంధ్ర - ద్వారకాతిరుమల: చిన్న వెంకన్న ఆలయ ప్రాణదాన్ ట్రస్టు ద్వారా నిర్వహిస్తున్న ప్రథమ చికిత్స కేంద్రానికి తెనాలి వాస్తవ్యులు ఏవి సాంబశివరావు సహకారంతో ఆదివారం ఉదయం ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం సుమారు 2వేల మంది భక్తులకు అవసరమైన ఉచిత మందులను దేవస్థానం ప్రథమ చికిత్స కేంద్రానికి అందజేశారు. సహకరించిన దాతకు దేవాలయ కార్యనిర్వాహణాధికారి వేంద్ర త్రినాధ రావు, డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రమంలో ఆలయ సూపరింటెండెంట్ రమణ రాజు,డాక్టర్ దుర్గాప్రసాద్ వున్నారు.

సంగీత ప్రియులను అలరించిన గాత్ర కచేరి

విశాలాంధ్ర - ఏలూరు: ఏలూరుకు చెందిన ప్రముఖ కళా సంస్థలు ఫైన్ ఆర్ట్స్ అకాడమీ హిందూ యువజన సంఘం (వై.ఎం.హెచ్.ఏ) సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం వై.ఎం. హెచ్.ఏ హాలు నందు కీర్తిశేషులు గుడిపాటి గోపాల కృష్ణమూర్తి జ్ఞాపకార్థం డా. గుడిపాటి లలితాశర్మ సహకారంతో "కళారత్న" డి.వి.మోహనకృష్ణ గాత్ర సంగీత కచేరి ఏర్పాటుచేశారు. వీరికి వయొలిన్‌తో పెరవలి నందకుమార్, మృదంగంతో పెరవలి జయ భాస్కర్ సహకరించారు. ఉభయ సంస్థల అధ్యక్షులు పరిమి సావిత్రి,యర్రా సోమలింగేశ్వరరావుల అధ్యక్షతన జరిగిన సభలో కళాకారులను ఘనంగా సత్కరించారు.

కొటికలపూడికి అభినందనలు

విశాలాంధ్ర -భీమవరం: జనసేన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు కోటికలపూడి గోవిందారావు జనసేన-టీడీపీ సమన్వయ కమిటీలో సభ్యుడిగా ఎన్నికైన సందర్భంగా భీమవరం నియోజకవర్గ జనసేన ఎంపీటీసీ సభ్యులు ఆదివారం అభినందనలు తెలిపారు. కొటికలపూడి గోవిందరావు మాట్లాడుతూ వచ్చే 2024 ఎన్నికల తర్వాత ఆంధ్రప్రదేశ్ లో అభివృద్ధి తో కూడిన సంక్షేమ ప్రభుత్వం ఏర్పడాలనే లక్ష్యంతో ఇరు పార్టీలు సమన్వయంతో పని చేస్తాయని, అలాగే జిల్లాలో 15 సీట్లలో ఒక్క సీటు కూడా వైసీపీ గెలవ కూడదని, 15 కి 15 సీట్లు రెండు పార్టీల కూటమి మాత్రమే గెలవాలని గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు మీరంతా కలసి కట్టుగా పని చేయాలన్నారు.

చంద్ర బాబు అక్రమ అరెస్టుకు నిరసన

విశాలాంధ్ర -కైకలూరు : మండలంలోని ఆటపాకలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం(మాగంటి నిలయం)లో నారా చంద్రబాబు నాయుడు గారి అక్రమ అరెస్టు - అక్రమ రిమాండ్ నేపథ్యంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెన్మేత్స త్రినాథ్ రాజు ఆధ్వర్యంలో 23 వ రోజు రిలే నిరాహారదీక్షలు కార్యక్రమంలో పాల్గొని సంఘీభావం ప్రకటించారు. నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం కక్ష సాధింపు చేర్యాల్లో బాగాంగస్ అక్రమంగా అరెస్ట్ చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు ఏలూరు పార్లమెంటు మాజీ సభ్యులు మాగంటి వెంకటేశ్వరరావు (బాబు), జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే గన్నీ వీరాంజనేయులు, మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్ రావు, మాజీ జడ్పీటీసీ బొమ్మనబోయిన విజయలక్ష్మీ, పెన్మేత్స వెంకటేశ్వరరాజు (వెంకటరాజు), కొడాలి వినోద్,రాష్ట్ర తెలుగుయువత కార్యనిర్వహక కార్యదర్శి పూల రామచంద్రరావు(రాజీ), రాష్ట్ర టిడిపి వడ్డీ సాధికారిక కన్వీనర్ భలే ఏసురాజు, రాష్ట్ర టిడిపి ఎస్.సి సెల్ కార్యదర్శి పంతగాని సురేష్, ముదినేపల్లి మండల టిడిపి మాజీ అధ్యక్షులు వీరమల్లు నరసింహ రావు, జిల్లా టిడిపి కార్యనిర్వహక కార్యదర్శి పోలవరపు లక్ష్మీరాణి,జిల్లా తెలుగుమహిళా కార్యదర్శి కందేపి పద్మ,జిల్లా టిడిపి బి.సి సెల్ అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ చక్రవర్తి.దీక్ష లో పాల్గొన్న తెలుగుదేశంపార్టీ నాయకులు వీరాబత్తిన సుధ,మండల టిడిపి ప్రధాన కార్యదర్శి పి.రాధకృష్ణ,జిల్లా టిడిపి రజక సాధికారిక డైరెక్టర్ కంచర్ల రామకృష్ణ,గంగుల ఏసురాజు,ఆగోల్లు భలే స్వామి, నియోజకవర్గ టిడిపి యస్.సి సెల్ ప్రధాన కార్యదర్శి ఈదా వెంకటస్వామి, మండల తెలుగుమహిళ అధ్యక్షురాలు గంగుల శ్రీదేవి, కార్యదర్శి శీలం కృష్ణవేణి, భుజబపట్నం మాజీ సర్పంచ్ గుజ్జుల రామలక్ష్మి, మండల టిడిపి యస్.సి సెల్ అధ్యక్షులు వాసుపల్లి సతీష్ ఖన్నా, కైకలూరు పట్టణ టిడిపి ఉపాధ్యక్షులు పడమట వాసు, ఆటపాక గ్రామ టిడిపి అధ్యక్షులు రాయినూతల సునీల్, సురేష్, నున్న సాయి, ఈదా యేబు,గడిదేశి విజయ్ కుమార్,యామల మణి తదితరులు పాల్గొన్నారు. జనసేన నాయకులు కొల్లి వరప్రసాద్ (బాబి), వీరమహిళ తోట లక్ష్మీ సంఘీభావం తది తరులు ప్రకటించారు.

వైసీపీకి గుణపాఠం తప్పదు

విశాలాంధ్ర-వీరవాసరం: రాష్ట్రంలో వైసిపి చీకటి పాలనకు త్వరలోనే తెరపడనుందని, ఆ పార్టీకి గుణపాఠం చెప్పేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని జిల్లా బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి కౌరు భాస్కరరావు అన్నారు. మండలం లోని రాయకుదురు, మత్యపురి గ్రామాల్లో చింతా కనకయ్య, కౌరు భాస్కరరావు ఆధ్వర్యంలో కాంతితో క్రాంతి కార్యక్రమంలో భాగంగా కాగడాలు కొవ్వొత్తులతో వైసిపి చీకటి పాలనను తరిమి కొడదామంటూ నినాదాలు చేస్తూ నిరశన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుపై పెట్టిన అక్రమ కేసులను కొట్టివేయాలని కోరారు. కార్యక్రమంలో వీరవల్లి చంద్రశేఖర్, కొల్లెపర శ్రీనివాసు, తెలుగుయవత కౌరు శివకృష్ణ, వీరవల్లి సురేష్, చింతపల్లి మాణిక్యాలరావు, పంజా వెంకటేశ్వరావు, మళ్ల శ్రీరామమూర్తి, ఆకుల బాలరాజు, గన్నమనేడి జయప్రసాద్, కొడమంచిలి లక్ష్మీనారాయణ, ఇప్పర్తి చిరంజీవి, రొంగల కృష్ణవేణి, రొంగల అశోక్ కుమార్, బొల్లంపల్లి ప్రసాదు, తమ్మిరెడ్డి సుబ్బు, వీరవల్లి శివ, కడలి సత్యనారాయణ, కౌరు శ్రీనివాసు, బొక్క శ్రీను, శిలబోయిన కొండ, దొంగ సాంబశివ, గుబ్బల రాంబాబు, జోగి చిన్న, కుక్కల ముసలయ్య, జోగి నరసింహ, కౌరు దుర్గారావు, వనం కొండ, గుబ్బల బాబురావు, విరవల్లి శ్రీనివాసు, బొక్క శీను(పొట్టి శ్రీను), దొంగ వెంకన్న, పితాని శ్రీను, కౌరు ప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

పశు వైద్యశాల సమస్య పరిష్కరిస్తాం

విశాలాంధ్ర - ముదినేపల్లి: ముదినేపల్లి పశువైద్యశాల సమీప రోడ్డుకంటే పల్లంగా ఉండుటవలన వర్షా కాలంలో వర్షపు నీరు నిలిచి ఉంటున్న కారణంగా సదరు సమస్య శాశ్వత పరిష్కారం కోసం మెరకమట్టి, గ్రావెల్ తోలుటకు కావలసిన నిధులు మంజూరు కొరకు తగు ప్రతిపాదనలు ఉన్నతాధికారులకు పంపినట్లు పశు సంవర్ధక శాఖ జెడి డా. జి.నెహ్రూ బాబు తెలిపారు. అంతవరకు రహదారి మెరక చేసేందుకు మట్టి తోలించి తాత్కాలిక చర్యలు చేపట్టడమైనదన్నారు.సదరు సమస్యకు త్వరలో శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశిస్తున్నామన్నారు.

సూరేపల్లిలో టీడీపీ రిలే నిరహార దీక్షలు

విశాలాంధ్ర- ముసునూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి అవగాహనలేని పరిపాలన కోనసాగిస్తూ ,రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్నారని నూజివీడు నియోజక వర్గ టిడిపి ఇన్‌చార్జి ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు.ఆదివారం మండలంలోని సూరేపల్లి గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్టునకు నిరసనగా టిడిపి శ్రేణులు చేస్తున్న నిరహార దీక్షకు మద్దతు తెలిపారు.ఈ నిరహార దీక్షలో గద్దే రఘుబాబు ,మల్లిబాబు, కోక్కిరిపాటి శోభనాద్రి, లక్కపాము కాం తారావు,పనగంట నాగేశ్వ రారవు, రఘుబాబు,ఓబేలినేని ప్రసాద్, కోల్లి వెంకటేశ్వరరావు,గూ్రటు వెంకటేశ్వ రరావు, గూ్రటు వలరాజు,కట్టుబోయిన సత్యం,గూ్రటు అర్జునరావు, గూ్రటూ సత్యనారా యణ,తదితరులు పాల్గొన్నారు.

మూగ జీవులను కబేళాకు తరలిస్తున్న వారిపై కేసు నమోదు

విశాలాంధ్ర-టి నరసాపురం: మూగజీవులను కబేళాకు తరలిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేసి నట్లు ఎస్ ఐ బి సురేంద్ర కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం శ్రీకాకుళం జిల్లాకు చెందిన బట్ట గోవిందు, లావేటి యోగేంద్ర, బుద్దాల లక్ష్మణరావు, కూడిపోయిన దాసు అనువారు రెండు వ్యాన్ లలో 20 ఆవులు 8 గిత్తలను శ్రీకాకుళం నుండి హైదరాబాద్ కు అక్రమంగా కబేళాకు తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారంతో మక్కినవారిగూడెం వద్ద తనిఖీ చేసి మూగ జీవులను నిర్బంధించి తరలించడాన్ని గుర్తించినట్లు ఆయన తెలిపారు. వీఆర్వో జిల్లా సుభాష్ చంద్ర బోస్ ఫిర్యాదుతో ఆదివారం కేసు నమోదు చేసి మూగ జీవులను సంరక్షణ నిమిత్తం గోశాలకు తరలించినట్లు ఆయన తెలిపారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగించొద్దు

విశాలాంధ్ర - ఏలూరు క్రైమ్: శాంతి భద్రతలకు విభాగం కల్పిస్తే కఠిన చర్యలు చేపడతామని రెండో పట్టణ ఎస్ ఐ శుభశేఖర్ హెచ్చరించారు. ఆదివారం రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ప ఎస్ఐ శుభ శేఖర్, సిబ్బంది పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసము ఉంటున్న రౌడీ షీటర్ల కు కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రౌడీ షీటర్లతో ఎస్ ఐ మాట్లాడుతూ ఏదైనా కేసులలో ఉండి రౌడీ షీట్ ను ఓపెన్ చేస్తే మీరు మంచి పరివర్తనతో ఉంటే వారిపై రౌడీ షీట్లు తొలగించేందుకు ఉన్నతాధికారులకు సిఫార్సు చేస్తామన్నారు.రౌడీ షీట్లు కలిగి ఉండి ప్రజాశాంతికి లేదా ప్రైవేట్ సెటిల్మెంట్‌లకు ప్రయత్నం చేసే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. రౌడీ షీటర్ల జీవనోపాధికి ఏయే వృత్తులు నిర్వహిస్తున్నారు అనే విషయాలపై రౌడీ షీటర్ లను అడిగి తెలుసుకున్నారు.

29వ రోజు టీడీపీ రిలే నిరాహార దీక్షలు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం: తెదేపా జాతీయ అధ్యక్షులు చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయడంతో రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు నియోజవర్గ స్థాయిలో కొయ్యలగూడెం పట్టణంలో నిర్వహిస్తున్న సామూహిక నిరాహార దీక్ష 29వ రోజుకు చేరుకుంది. ఆదివారం బుట్టాయిగూడెం మండలానికి చెందిన తెదేపా నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో దీక్ష శిబిరంలో పాల్గొన్నారు. ముందుగా శిబిరం వద్ద ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఎన్టీఆర్, బాబు జగజ్జీవన్ రామ్, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బొరగం శ్రీనివాసరావు ఉన్నారు.